విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శుక్రవారం 16, ఫిబ్రవరి 2024 4 పేజీలు

జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల ప్రక్రియ వేగవంతం

జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: జిల్లాలో జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు అందించే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ చాంబర్లో జర్నలిస్టుల హౌసింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నెల్లూరు అర్బన్,రూరల్ మండలాలలో అర్హులైన వారి కోసం జర్నలిస్టు కమిటీ సభ్యులతో కలసి వారం రోజుల లో అనువైన స్థలం గుర్తించాలని నెల్లూరు ఆర్డీఓ ను ఆదేశించారు. నెల్లూరు నగరం మినహా కావలి, కందుకూరు,ఆత్మకూరు , నెల్లూరు డివిజన్లలో ఇళ్ళ స్థలాల కోసం భూమి సిద్దం గా వున్నందున అర్హులుగా గుర్తించిన వారి జాబితాను ఇన్చార్జి మంత్రి ఆమోదం తీసుకుని స్థలాల పంపిణీకి చర్యలు చేపట్టాలని సమాచార శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశం లో ఆర్డీఓ మలోల , కమిటీ సభ్యులు మస్తాన్ రెడ్డి, వి.వెంకటేశ్వర్లు, జిల్లా సమాచార శాఖ సదారావు తదితరులు పాల్గొన్నారు.

ఏపీలో అవినీతి, దోపిడీ పాలన

ఎన్నికల సమరానికి సన్నాహక సభ

22న శివరాజ్ సింగ్ చౌహన్ నెల్లూరు రాక

బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి వెల్లడి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఈనెల 22నమధ్య ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ నెల్లూరుకు వస్తున్నారు. ఈ సందర్భంగా నెల్లూరులో 5 పార్లమెంట్లో పరిధిలోని ఎన్నికల సమరానికి సన్నాహక సభ నెల్లూరులో జరుగుతుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందరేశ్వరి తెలిపారు. గురువారం నెల్లూరులో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయింది. అన్ని రంగాల్లో దోపిడీ జరుగుతోంది. ఇసుక దోపిడి పై జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ స్పందించింది. ప్రస్తుతం విచారణ జరుగుతోంది అని ఆమె అన్నారు. ఈరోజు రాష్ట్రంలో ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నది. కేవలం భారతీయ జనతా పార్టీ మాత్రమేనని ప్రజల్లోకి వెళ్లినఈ ప్రభుత్వం పై ప్రజలు ఎంతో అసహనంతో ఉన్నారు వారు చెప్తుంటే తెలుస్తుందన్నారు.కేంద్రగ్రామీణాభి వృద్ధినిధులనురాష్ట్రం పక్కదారి పట్టించింది,ఈ విషయాన్ని కేంద్రం ప్రభుత్వ కమిటీ పరిశీలించి నివేదిక ఇచ్చింది.నిధులవినియోగంపై యూటిలిజెషన్ సర్టిఫికెట్ అడిగారు తిరుపతి ఉప ఎన్నికల్లో వై.సి.పి. నేతలు 35 వేల దొంగ ఓట్లను చేర్చింది వాస్తవం కాదా అని అన్నారు, ఈరోజు ఎన్నికల

2

టీడీపీ, జనసేన కూటమికి మద్దతివ్వండి

టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం..మాజీ మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: టీడీపీ, జనసేన కూటిమికి ప్రజలు మద్దతివ్వాలని, టీడీపీ అధికారంలో వుంటేనే అభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి, టీడీపీ నగర నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు.నెల్లూరు నగరం 3వ డివిజన్ లో బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, టీడీపీ నగర నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ పొంగూరు నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్లోని అపార్ట్మెంట్లలో పర్యటించి రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం - జనసేన పార్టీలకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. టీడీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని. నారాయణకే గుర్తు చేస్తుండడంతో ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం మాజీ మంత్రి నారాయణ...స్థానిక టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. నేను చేసిన అభివృద్ధిని ప్రజలు నాకే గుర్తు చేస్తుండడం చాలా సంతోషంగా ఉందన్నారు. సేవ చేశాం అనే దానికి అదే నిదర్శనమన్నారు. నెల్లూరు సిటీలో వేసిన ఎన్టీఎన్ రోడ్లను ప్రజలే గుర్తుచేస్తున్నారన్నారు. ఏ ఇంటి కెళ్లినా ఈ సారి వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే...అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టుని పూర్తి చేసి...దోమలు లేని నగరంగా తీర్చి దిద్దాలని కోరుతున్నారన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే... నేను ఫస్ట్ నిరుపేదలందరికి టిడ్కో గృహాలు పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు. నేను మున్సిపల్ శాఖామంత్రిగా వున్న సమయంలో నెల్లూరు సిటీకి 43వేల ఇళ్లను మంజూరు చేయించానని గుర్తు చేశారు. కొంత మందికి ఇళ్లు కూడా ఇవ్వడం జరిగిందని...కొన్ని ఇళ్లు అయితే చివరి దశలో ఉన్నాయని...వాటిని కూవాటినిడా ఇచ్చే టైంలో ఎలక్షన్ కోడ్ వచ్చేసిందన్నారు. దాని కారణంగా ఇవ్వలేకపోయామన్నారు. కానీ ప్రభుత్వం వచ్చి ఐదేళు అయినా...పేదలకి ఇళ్లు ఇవ్వకుండా మోసం చేసిందని మండి పడ్డారు. నిన్న జరిగిన ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో గందరగోళం జరగడం బాధాకరమన్నారు. చక్కగా వాటిని పూర్తి చేసి...పేదలకి ఇవ్వండని...మేము కూడా సంతోషిస్తామని చెప్పారు. దాదాపు వాటిని ఐదేళ్లు మూలనడేసి...మరో 20 రోజుల్లో ఎలక్షన్ వస్తుందని ఉద్దేశంతో ఇప్పుడు ఇవ్వటం కరెక్ట్ కాదన్నారు. తమిళనాడు సీఎం స్టాలిన్ చూసి...మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నేర్చుకోవాలని హితవు పలికారు. మొత్తం 114 మున్సిపాలిటీల్లో ఇదే విధంగా ఇళ్లు కట్టిస్తే...వాటిని ఈ ప్రభుత్వం ఇవ్వకుండా సర్వనాశనం చేసిందని ఆరోపించారు. అపార్ట్ మెంట్లకు తెలుగు దేశం పార్టీ రంగులు వేయవద్దని చంద్ర బాబును ఆదేశించారని...చక్కటి

2

పారదర్శకంగా ప్రజల ముంగిటకే పాలన

జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: అవినీతి రహితంగా, ఎటువంటి వివక్షకు తావులేకుండా పారదర్శకంగా ప్రజల ముంగిటకే పాలన తీసుకురావాలనే గొప్ప లక్ష్యంతో ప్రభుత్వం గ్రామ, వార్డు వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసిందని, ప్రజలకు సత్వర, మెరుగైన సేవలు అందించడంలో వాలంటీర్ల పనితీరు అభినందనీయమని జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. గురువారం ఉదయం గుంటూరు జిల్లాలోని పిరంగిపురం నుంచి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వరుసగా 4వ ఏడాది వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించగా, నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుంచి జిల్లా కలెక్టర్ హరి నారాయణన్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ సేవలందిస్తున్న వాలంటీర్ల పనితీరు అభినందనీయమన్నారు. సేవాభావంతో పనిచేస్తున్న వాలంటీర్లను సత్కరించాలనే గొప్ప ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఇందులో భాగంగా ఉత్తమ సేవలందించిన వాలంటీర్లను గుర్తించి వారిని సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాలతో సత్కరించనున్నట్లు చెప్పారు. జిల్లాలో 12517 మందికి సేవా మిత్ర

2

భగవంతుడికి పేద ధనిక తేడా ఉండదు :మంత్రి కాకాణి

విశాలాంధ్ర- మనుబోలు: భగవంతుడికి పేద ధనిక తేడా ఉండదని వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం ఆయన మనుబోలు మండలం పిడూరు గ్రామ హరిజన వాడ మిట్ట రాములవారి దేవస్థాన ప్రారంభోత్సవం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సీనియర్ నాయకులుమన్నెమాల సాయి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి కాకాని మీడియాతో మాట్లాడుతూ దేవాలయాల నిర్మాణానికి నిధులతో పాటు సంకల్పంసిద్ది అవసరమని సాయి మోహన్ రెడ్డి సంకల్ప సిద్దితో దేవాలయ నిర్మాణానికి అనుకోవడం అభినందనీయం అన్నారు. ఒక రోజంతా ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కేటాయించి దేవాలయాల ప్రారంభోత్సవం విగ్రహ ప్రతిష్టలు చేయడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా పిడూరు హరిజనవాడలో రాముల వారి దేవాలయాన్ని ప్రారంభించి విగ్రహ ప్రతిష్ట చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద దళితి కాలనీలో దేవాలయాలకు నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి జగన్మోహన్ రెడ్డికి ఆ రాముల వారి ఆశీస్సులు ఉండాలని కోరారు. తాను శ్రీరాముని ఆశీస్సులు కోసం వస్తే తనకు తోడుగా దేవుడు విగ్రహం అందించిన సాయి మోహన్ రెడ్డి కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సాయి మోహన్ రెడ్డి మాట్లాడుతూ

2

21న గౌతమ్ రెడ్డి వర్ధంతి

విశాలాంధ్ర-ఉదయగిరి: రాష్ట్ర మాజీ మంత్రి దివంగత నేత మేకపాటి గౌతంరెడ్డి 2 వర్ధంతి ఈనెల 21న పట్టణంలోని మేకపాటి గౌతంరెడ్డి వ్యవసాయ కళాశాలలో నిర్వహిస్తామని మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ గౌతమ్ రెడ్డి వర్ధంతి సందర్భంగా సినీ గేయ కళాకారుల చేత భక్తి గీతాలు ఆలపిస్తారన్నారు. అదేవిధంగా మాడుగుల నాగపని శర్మ ప్రవచనాలు. వడ్డీ మహేశ్వరి చేత భరతనాట్యం కార్యక్రమం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు బహుమతులు ఇవ్వబడతాయని తెలిపారు. మధ్యాహ్న భోజన కార్యక్రమం కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు గౌతమ్ రెడ్డి శృతి వనం రూ.7 కోట్లతో నిర్మించేందుకు ప్రభుత్వం అంగీకరించిందన్నారు. ఆ రోజే శంకుస్థాపన కూడా చేస్తామని తెలిపారు. బడుగు బలహీన పేద ప్రజలు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే లబ్ధి పొందాలన్నారు. రానున్న ఎన్నికల్లో మరో మారు ఆయన్ను ముఖ్యమంత్రి చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వెలిగొండ ప్రాజెక్టు రన్నల్సు పూర్తయ్యాయని త్వరలో పెద్దిరెడ్డిపల్లి జలాశయానికి నీరు వస్తే ఈ ప్రాంతం సుపక్షితంగా ఉంటుందని అన్నారు వ్యవసాయ కళాశాలను త్వరలో యూనివర్సిటీ అయ్యే అవకాశం ఉందని అన్నారు కళాశాలలో నిర్వహిస్తున్న నర్సరీ హైవే రోడ్డు నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి జడ్పీ కో ఆప్షన్ నెంబర్ షేక్ గాజుల తాజుద్దీన్ కళాశాల బిన్ డాక్టర్ టీవీ గోపికృష్ణ సచివాలయ కన్వీనర్ కల్లూరి కృష్ణారెడ్డి రోహిత్ రెడ్డి వైఎస్ఆర్ సీపీ నాయకులు కళ్ళు రోహిత్ రెడ్డి వైయస్సార్సీపి జిల్లా యువ నాయకులు షేక్ గాజుల సర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన కూటమికి మద్దతివ్వండి

(మొదటి పేజీ తరువాయి)

అందమైన రంగులను వేయాలని చెప్పారని...అందుకోసం...నాణ్యమైన పెయింటింగ్‌తో వాటికి రంగులు వేయడం జరిగిందన్నారు. దానిని కూడా జగన్ ప్రభుత్వం తీసేసి...వైసీపీ రంగులు వేసుకోవడం సిగ్గుచేట న్నారు. మరో 20 రోజుల్లో ఎలక్షన్ నోటిఫికేషన్ వస్తుందని...అదే విధంగా మరో రెండు నెలల్లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నేను అధికారంలోకి రాగానే...నిరుపేదలకి ఇళ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డ్రింకింగ్ వాటర్ ఈ మూడు ప్రాజెక్టులను పూర్తి చేస్తానని...అదే విధంగా మిగిలిపోయిన కొన్ని వర్కులను కూడా కంప్లీట్ చేస్తానని హామీ ఇచ్చారు. ప్రధానంగా తెలుగుదేశం ప్రభుత్వంలో ఉన్న సంక్షేమ పథకాలన్నింటిని మళ్లీ తీసుకు వస్తామని స్పష్టం చేశారు. నిరుపేదలైన దివ్యాంగులకి బ్యాటరీ ట్రై సైకిళు ఇస్తే...వాటిని కూడా ఈ ప్రభుత్వం సీజ్ చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. అధికారులు రాజకీయ నాయకుల మాటల విని ఇబ్బందులు పడవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మామి డాల మధు, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి ,కాంటెస్ట్ అభ్యర్థి విజయమ్మ,3వ డివిజన్ ప్రెసిడెంట్ కోవి రమణయ్య,మాజీ కార్పొరేటర్ శైలజ, గోవర్ధన్,లక్ష్మీ, నాయకులు సుదీర్,వేంకట రమణయ్య, సుధాకర్, టిడిపి ముఖ్య నాయకుల తదితరులు పాల్గొన్నారు.

ఏపీలో అవినీతి, దోపిడీ పాలన

(మొదటి పేజీ తరువాయి)

సంఘం దీనిపై విచారణ చేసి బాధ్యులపైచర్యలుతీసుకుంటున్నారు ఇదివాస్తవం కాదాఎన్నికల సంఘానికి ఫిర్యాదుచేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చిందిఎలాంటి అవకతవకలు జరగలేదని రెవిన్యూ.. పోలీస్ అధికారులు నివేదిక ఇచ్చారు దీనిపై కూడా విచారణ జరుగు తోంది.రాష్ట్రంలోలిక్కర్మాఫియాపేట్రేగిపోతోంది.రాష్ట్రంలోకేంద్ర ప్రభుత్వం వేసిన రహదారులు బాగున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రహదా రులను పట్టించుకున్న పాపాన పోలేదు అదేవిధంగా రైతాంగం, కార్మిక సంఘాలు ఈనెల 16వ తేదీ తలపెట్టిన భారత్ బంద్ పై విలేకరులు పురందరేశ్వరి ప్రశ్నించగా ఈరోజు దేశంలో రైతులకు ఎక్కడ పంట పండించుకున్న ఎక్కడైనా అమ్ముకునేటువంటి సౌలభ్యం కల్పించింది కేవలం కొంతమంది ట్రేడర్స్ రైతుల పేరుతో చేస్తున్న అరాచకాలను దెబ్బ కొట్టడానికి ఈరోజు భారతీయ జనతా పార్టీ కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో రైతా దాన్ని ఆదుకునేందుకు ఎన్నో కొత్త ప్రణాళికలు తీసుకువచ్చిందని వాటిని రైతులు అర్థం చేసుకుంటున్నారని అయితే కొంతమంది స్వార్థపరులు వారి వ్యాపారాలు దెబ్బతింటాయని రైతులను రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం మాట్లాడుతున్నారని ఆమె అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలో గల బిజెపి ప్రభుత్వం పూరి గా రైతుల పక్షాన ఉండి రైతులను కాపాడేందుకు చేస్తున్న ప్రయత్నంలో ఎటువంటి రాజీ పడటం లేదని ఆమె తెలిపారు. రాష్ట్రంలో పొత్తుల విషయమై కేంద్రంలోని పార్టీ పెద్దలు తుది నిర్ణయం తీసుకుంటారని ఆ నిర్ణయాలను రాష్ట్రంలోని ప్రతి కార్యకర్త తూచా తప్పక ఆమోదించేం దుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. విలేకరి అడిగిన మరో ప్రశ్నకు పురుంధతి సమాధానం ఇస్తూ తనను పార్టీ నాయకత్వం ఎక్కడ నుంచి ఏ స్థానానికి పోటీ చేయమంటే తాను అక్కడ నుంచి పోటీ చేస్తానని అందుకు నేను సిద్ధంగా ఉన్నానని ఆమె అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎక్స్ ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, రాష్ట్ర నాయకులు సురేష్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, రాజేశ్వరి, ఆంజనేయ రెడ్డి, భరత్ కుమార్ యాదవ్జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

భగవంతుడికి పేద ధనిక తేడా ఉండదు :మంత్రి కాకాణి

(మొదటి పేజీ తరువాయి)

దేవాలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కు ఎల్లవేళలా రుణపడి ఉంటామని అన్నారు. అదేవిధంగా దేవాలయ నిర్మాణానికి సహకరించిన దాతలు గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, దాసరి భాస్కర్ గౌడ్ ,మల్లికార్జున్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, మధు రెడ్డి, వెంకటసుబ్బ యాదవ్, చెముడు గుంట ఏడుకొండలు, గుంజ రమేష్, ఆది నారాయణ, ముంగర రవీందర్ రెడ్డి ,రమేష్, మహేంద్ర, తుపాకుల గిరి,మండల వ్యాప్తంగా వైకాపా నాయకులు పాల్గొన్నారు.

సచివాలయం ప్రారంభోత్సవం

మాట నిలుపుకున్న నేత జగన్

విశాలాంధ్ర-గుర్రంకొండ : మండలంలోని వేల్లోపల్లి గ్రామంలో నూతన సచివాలయం నిర్మాణం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి సమ్రీన్ ముక్తి యార్ ఆర్ బీ కే చైర్మన్ జయచంద్రారెడ్డి మండల ప్రత్యేక ఆహ్వానితుడు యోగేంద్ర మాట్లాడుతూ జగన్ ఇచ్చిన మాట ను గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించడమే ఏకైక ధ్యేయంగా ప్రతి గ్రామంలో సచివాలయం విలేజ్ క్లినిక్, ఆర్‌బికే కార్యాల యంలో నిర్మించి గ్రామాలలో సేవ అందిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికలలో మరోవారు జగన్ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగర్ విండో చైర్మన్ నక్కా చంద్రశేఖర్, ఎల్వి రమణ పంచాయతీ కార్యదర్శి నందిని ప్రజలు పాల్గొన్నారు.

100 దేవాలయాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు

రాష్ట్ర వ్యవసాయ,సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

విశాలాంధ్ర-పొదలకూరు : అభివృద్ధి, సంక్షేమంతో పాటు ఆధ్యాత్మికతను కూడా మేళవించి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేందుకు సర్వేపల్లిల్లె నియోజకవర్గంలో సుమారు 100 దేవాలయాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర వ్యవసాయ,సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పొదలకూరు మండలం విరువూరు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారం భోత్సవాలను మంత్రి పెద్ద ఎత్తున చేపట్టారు. మొదటగా విరువూరు గ్రామం లోని గిరిజన కాలనీలో 10 లక్షలతో టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ నిధులతో సమరత సేవ ఫౌండేషన్ అధ్వర్యంలో నిర్మితమైన రామాలయ విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్నారు. విరువూరు గ్రామంలో 50.00 లక్షల సీజేఎఫ్ నిధులతో రామా లయం నిర్మించేందుకు భూమి పూజ నిర్వహించారు. 24 లక్షల వ్యయంతో

నిర్మించనున్న విద్యుత్ శాఖ సెక్షన్ ఆఫీస్ కం కంట్రోల్ రూమ్ భూమి పూజ చేశారు. జలజీవన్ మిషన్ క్రింద 87.20 లక్షల వ్యయం తో ప్రతి ఇంటికి రక్షిత తాగునీరు సరఫరా కొరకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా 40 లక్షల ఖర్చుతో నిర్మించిన సైడ్ కాలు వలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జొన్నల మిట్ట గిరిజన కాలనీలో కూడా ఇటీవల రామాలయము ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. విరువురులో విద్యుత్ శాఖ సెక్షన్ ఆఫీస్ కం కంట్రోల్ రూమ్ నిర్మించు కోవడంతోపాటు, 11 లక్షల బ్రేకప్ కూడా కొనుగోలు చేశారన్నారు. గ్రామానికి అవసరమైన మౌలిక సదుపా యాలను సమకూర్చామన్నారు. అనంతరం మనుబోలు మండలం పిడూరు గ్రామం హరిజనవాడలో నిర్మితమైన శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ అవసరమైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఎల్లవేళలా చేసుకుంటూ వెళ్తున్నామని దానికి తోడు ఆధ్యాత్మికతతో కూడిన భగవంతుని ఆలయాలు నిర్మించుకోవడం కూడా అవసరమన్నారు. భగవంతుని ప్రార్థిస్తూ మన కార్యక్రమాలను చేసుకుంటూ వెళ్లినప్పుడు అన్ని సజావుగా సాగుతాయని ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ కార్య క్రమంలో అధికారులు , ప్రజా ప్రతినిధులు,భక్తులు పాల్గొన్నారు.

పది పరీక్షలకు విద్యార్థుల సన్నద్ధం

నూరు శాతం ఉత్తీర్ణత కోసం శ్రమిస్తున్న ఉపాధ్యాయులు

మండలంలో 827 మంది విద్యార్థులు

వచ్చే నెల 18 నుంచి పది పరీక్షలు మొదలు

విశాలాంధ్ర-నెల్లూరు : పదో తరగతి పబ్లిక్ పరీక్షల్ ఉత్తర్ణీత సాధిం చేందుకు విద్యార్థులు సిద్ధమయ్యారు. ప్రతి పాఠశాలల్లోను విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు 10వ తరగతి విద్యా ర్థులను తీర్చదిద్దుతున్న తీరు తుది దశకు చేరింది. వచ్చే నెల 18వ తేది నుంచి 10వ తరగతి పరీక్షలు నిర్వహించనున్నట్లు విద్యాశాఖ ముందుగానే ప్రకటించడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు పూర్తిస్థాయిలో సన్నద్ధమవు తున్నారు. మెరిట్ విద్యార్థుల మంచి మార్కులు సాధించేలా వెనుకబడిన విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కసరత్తు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి ఉదయం, సాయంత్రం అదనపు సమయాలు కటాయించి విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు. ఆత్మకూరు పట్టణంలో 23 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఉండగా అందులో 827 మంది పదవ తరగతి విద్యార్థులు పరీక్షలకు సన్నధమవుతున్నారు.

విధిగా మోడల్ టెస్టులు...

ప్రభుత్వం అందచేసిన మోడల్ టెస్టుల ప్రకారం ఉపాధ్యాయులు విద్యా ర్థులకు బోధన చేస్తూ పరీక్షలు ఎప్పటికప్పుడు నిర్వహిస్తున్నారు. ప్రతి సబ్జెక్ట్‌లోని పాఠ్యాంశాలను క్షుణ్ణంగా అర్థం చేసుకుని పాఠ్యం శంలోని ప్రశ్నలకు జవాబులను రూపొందించేలా యాక్షన్ ప్లాన్ తో విద్యార్థులు సిద్ధమవు తున్నారు. ఉదయం గంట,సాయంత్రం గంటన్నర అదనపు తరగ తులు నిర్వహిస్తూ వారికి పౌష్టికాహారం అందచేస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ గైడ్ లైన్స్ ప్రకారం కొన్ని పాఠశాలల్లో వారానికో పరీక్ష నిర్వహిస్తుండగా మరికొన్ని పాఠశాలల్లో మాత్రం బాగా మెరిట్ విద్యార్థులను గుర్తించి వారికి ప్రతి రోజు పరీక్ష నిర్వహిస్తున్నారు.

విజయకేతనం బుక్స్....

విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం ఈ ఏడాది జిల్లా పరిషత్ నిధులతో ప్రత్యేకంగా విజయకేతనం అనే బుక్స్ తెలుగు, ఇంగ్లీషు మీడియాల్లో ముద్రింపచేసిన 10వ తరగతి విద్యార్థులందరికి ఉచితంగా అంద చేసింది. అన్ని సబ్జెక్టుల్లోను నిష్ణాతులైన ఉపాధ్యాయులచే రూపొందించ బడినఈ విజయకేతనం పుస్తకాలు విద్యార్థులకు చాలా బాగా ఉపయో గపడుతున్నాయని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చెబుతున్నారు.

పరీక్షల టైం టేబుల్

మార్చి 18 ఫస్ట్ ల్యాంగ్వేజ్ పేపర్ -1,మార్చి 19 సెకండ్ లాంగ్వేజ్,మార్చి 20 ఇంగ్లీషు,మార్చి 22 మ్యాథ్స్,మార్చి 23 ఫిజికల్ సైన్స్,మార్చి 26 బయాలజీ,మార్చి 27 సోషల్ స్టడీస్,మార్చి 28వ తేదీ మొదటి లాంగ్వేజ్ పేపర్-2 (కాంపోజిట్ కోర్సు)/ ఓఎస్ ఎస్ ఇ మెయిన్ లాంగ్వేహ్ పేపర్ -1,మార్చి 30వ తేదీ ఓఎస్ఎస్ ఇ-మెయిన్ లాంగ్వేజ్ పేపర్ -2(సంస్కృతం, అరబిక్,పర్షియన్), వొకేషనల్ కోర్సు పరీక్ష ఉంటుంది.

పారదర్శకంగా ప్రజల ముంగిటకే పాలన

(మొదటి పేజీ తరువాయి)

పురస్కారం కింద ఒక్కొక్కరికి రూ. 15 వేలు, 225 మందికి సేవారత్న పురస్కారం కింద ఒక్కొక్కరికి రూ 30 వేలు, 41 మందికి సేవా వజ్ర పురస్కారం కింద ఒక్కొక్కరికి రూ 45 వేల రూపా యలు నగదు బహుమతులు అందజేసి, ప్రశంసా పత్రం, శాలువా, మెడల్ తో సత్కరించనున్నట్లు వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ ప్రోత్సా హకాలతో వాలంటీర్లు మరింత మెరుగ్గా తమ సేవలను ప్రజలకు అందిం చాలని ఆకాంక్షించారు. అనంతరం ఉత్తమ సేవలందించిన వాలంటీర్లకు జడ్పీ చైర్ పర్సన్, మేయర్, కలెక్టర్ నగదు పురస్కారాలు అందజేసి, శాలువా, మెడల్, ప్రశంసా పత్రాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ స్రవంతి, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, డిఆర్డిఎ పిడి సాంబశివారెడ్డి, అడిషనల్ కమిషనర్ శర్మద, అధికారులు వాలంటీర్లు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పోకూరు శాఖ, నెల్లూరు జిల్లా

బంగారు నగలు వేలం ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమేమనగా ఈ దిగువ కనబరిచిన వ్యక్తులు మా బ్యాంకు నందు బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న రుణమును సకాలంలో తిరిగి చెల్లించలేదు. కావున తేదీ 17- 02 -2024 శనివారం మధ్యాహ్నం 3 గంటలకి బ్యాంకు ఆవరణంలో బహిరంగవేలము జరుపబడును. ఈ ప్రకటన నిమిత్తం అయిన ఖర్చును ఖాతాదారుడే భరించవలెను. వేలంలో పాల్గొనదలచిన వారు రూ.10.000/- ధరావత్ సొమ్మును చెల్లించి వేలంలో పాల్గొన వలెను. వేలములో పాడినవారు వెంటనే పూర్తి సొమ్మును చెల్లించి నగలు స్వాధీనం చేసుకొనవలెను. వేలంలో బంగారు నగలు ఎలా ఉన్నవి అలా అనే షరతు పై నిర్వహించబడును. ఎటువంటి కారణం తెలుపకనే మేము వాయిదా వేయుటకు నిలుపుదల చేయుటకు బ్యాంకు వారికి సర్వహక్కులు కలవు.

క్రమ సం.	అకౌంట్ నెంబర్	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	బంగారం గ్రా॥లలో	లోన్ అమౌంట్
01.	41128300288	లింగాబత్తిన ప్రియాంక తండ్రి చినమాలకొండయ్య పోకూరు గ్రామం, పలేటివారిపాలెం మం॥ పిన్‌కోడ్- 523113	17	61,275/-

తేది: **17.02.2024,** ప్రదేశం పోకూరు గ్రామం సం/- బ్రాంచ్ మేనేజర్

గూడూరులో తూతూ మంత్రంగా ప్రజాభిప్రాయ సేకరణ

గుట్టుచప్పుడు కాకుండా ప్రజాభిప్రాయ సేకరణలో మర్మమేంటి

యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షులుడేగా రవిరాఘవేంద్ర

విశాలాంధ్ర - గూడూరు : ఎటువంటి టముకు కానీ దండోరా కానీ వేయకుండా ప్రజాభిప్రాయ సేకరణ చేయడంలో ఆంతర్యం ఏమిటని ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీస్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు డేగ రవిరాఘవేంద్ర మైనింగ్ అధికారులు, నిర్వాహకులను ప్రశ్నించారు. గురువారం గూడూరులోని యునైటెడ్ ఫోరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఈ మైన్ లో ముగ్గురు ప్రమాదానికి గురై మృతి చెందారన్నారు. శ్రీనివాస మైన్లో పార్టనర్ విజయ్ భాస్కర్ కి రావాల్సిన వాటా ఇవ్వకుండా ద్రోహం చేశారన్నారు. దళిత కులానికి చెందిన విజయ్ భాస్కర్ కి న్యాయం జరిగే వరకు, ఆల్ ఇండియా ఎస్సీ ఎస్ టీ, బీసీ మైనారిటీ యునైటెడ్ ఫోరమ్ విజయ్ భాస్కర్ కి అండగా ఉండి, పోరాడతామన్నారు. అవసరం అయితే ధర్నా కూడా చేస్తామని అధికారులను హెచ్చరించారు. గూడూరు మండలం లోని తుంగపాలెం గ్రామంలోని శ్రీనివాస మైన్ గురించి ప్రజాభిప్రాయ సేకరణ తిరుపతి జిల్లా రెవిన్యూ అధికారి సమక్షంలో జరిగించన్నారు. కానీ ఆ ప్రక్రియ మొత్తం తూతూ మంత్రంగా సాగించన్నారు. వ్యవహారం మొత్తం డబ్బే ప్రధానంగా సాగిందన్నారు. శ్రీనివాస మైన గత భాగస్తుడు విజయ్ భాస్కర్ మాట్లాడుతూ 2013లో భోజిరెడ్డి, మరో ఏడుమంది కలిపి మొత్తం తొమ్మిది మంది భాగస్వామ్యంగా శ్రీనివాసమైన్ ని దాదాపు 6లకోట్ల రూపాయలకు కొనుగోలు చేశామన్నారు. 1819-1లో 166 ఎకరాలలో శ్రీనివాస్ మైన్ కొనుగోలు చేశామన్నారు. అప్పటి నుండి అందరు కలిసి వ్యాపారం చేశామన్నారు. శ్రీనివాస మైన్ కు అనుమతులు ఇవ్వద్దని జిల్లా రెవిన్యూ అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యునైటెడ్ ఫోరం జాతీయ ఉపాధ్యక్షులు వేగూరు విజయ్ కుమార్, ఫోరం సభ్యులు మాకాని వెంకటేశ్వర్లు, సభ్యులు పాల్గొన్నారు.

50 వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర - గూడూరు : కోట మండలం తిమ్మానాయుడు పాలెం పంచాయతీ నుండి వైసీపీకి చెందిన 50 కుటుంబాలు మండల పార్టీ అధ్యక్షులు మద్దాలి సర్వోత్తమ రెడ్డి అధ్యక్షతన నాయకులు మారంరెడ్డి శ్రీధర్ రెడ్డి అధ్వర్యంలో తెలుగు దేశం పార్టీలో చేరారు. మాజీ శాసన సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ పాశం సునీల్ కుమార్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. గ్రామం నుండి వార్డు మెంబర్ నాగేల్ల గురునాథం, నాగేల్ల కోటేశ్వరరావు, తిరుమూరు ప్రతాప్, తిరుమూరు చంద్రయ్య, కంచి చెంచయ్య, మర్రి శ్రీనివాసులు, వాదనాల శ్రీనివాసులు, ఎర్రమతి నాగేశ్వరరావు, నెల్లిపూడి బాల సుబ్రహ్మణ్యం, తిరుములశెట్టి రమణయ్యతోపాటు వారి అనుచరులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్, పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచు రామయ్య, కోట మండల నాయకులు పాదర్తి కోటేశ్వర రెడ్డి, షేక్ జలీల్ అహ్మద్, తీగల సురేష్ బాబు, కందల బాలకృష్ణ యాదవ్, సంసుద్దిన్, నౌషాద్, తిరుమూరు, మురళి, అనూక్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన గెలుపే లక్ష్యంగా పనిచేయండి

టీడీపీ జాతీయ నేత నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పిలుపు

విశాలాంధ్ర-మదనపల్లి: టీడీపీ, జనసేన గెలుపే లక్ష్యంగా పనిచేయాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఉదయం మదనపల్లికి వచ్చిన కిషోర్ కుమార్ రెడ్డిని స్థానిక టిడిపి, జనసేన నేతలు సాదరంగా కలిశారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. వైసీపీ ఎత్తు లను చిత్తు చేసేలా ప్రజలకు వైసిపి అరాచక పాలన గురించి వివరించాలన్నారు. జనసేన రాష్ట్ర కో-కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి మాట్లాడుతూ.. దొంగ ఓట్లతో గద్దెనెక్కాలని వైసీపీ చూస్తోందని చెప్పారు. జనసేన, టీడీపీ కార్యకర్తలు, నాయకులు దొంగబట్ల పైన ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని కలిసిన వారిలో మదనపల్లి టీడీపీ నేత యాలగిరి దొరస్వామి నాయుడు, నాదెళ్ల విద్య సాగర్, బాలు స్వామి పాల్గొన్నారు.



రాజధానిపై వైసీపీ నేతల డ్రామాలు

తెదేపా అధికార ప్రతినిధి గోచిపాతల మోషే

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల ఉమ్మడి రాజధానిగా హైదరాబాదును మరో 2 సం వత్సరాలు పొడిగించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ అగ్రశ్రేణి నాయకత్వం మాట్లా డటం వారి చేతకానితనానికి నిదర్శనమని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఆరో పించారు. 2014 సంవత్సరంలో నూత నంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు ముఖ్య మంత్రి హోదాలో రాష్ట్ర రాజధానికి (అమరావతి) ఏవిధమైన సదుపాయాలు కావాలో (అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు) ఏర్పాటుచేసినట్లు మోషే గుర్తుచేశారు. జగన్ మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిని విధ్వంసం చేస్తూ ప్రజాపాలన గాలికివదిలేసి ప్రతిపక్ష పార్టీలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడటాన్ని మోషే తప్పుపట్టారు. ఇప్పటివరకు ఉమ్మడి రాజ ధానిగా ఉన్న హైదరాబాద్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన బిల్డిం గులు , ఫర్నిచర్స్ తెలంగాణ (కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు) ప్రభుత్వానికి ధారాదత్తం చేసిన జగన్ప్రభుత్వం ఏమొహం పెట్టకొని హైదరాబాదు నగరాన్ని ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలనే ప్రతిపాదన చేస్తారని నిలదీశారు.

రూ.10 లక్షల ప్యాకేజీ ఉద్యోగాల సాధనే లక్ష్యం : డాక్టర్ విజయ శ్రీనివాస్

12

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : కష్టేఫలి నానుడికి భాష్యం కార్యరూపం దాల్చేందుకు ప్రకాశం ఇంజనీరింగ్ కాలెజీ సదా సిద్ధంగా ఉంటుందని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య భరోసా ఇచ్చారు. ప్లేస్ మెంట్స్ కోసం ఇచ్చే క్యాంపస్ రిక్రూట్మెంట్ శిక్షణ తర్వాత విద్యార్థులు నిత్యం ఆయా అం శాలపై దృష్టి సారిస్తే ఉత్తమ ప్యాకేజీతో ఉన్నత కంపెనీలలో ఉద్యోగ సాధనకు ప్రకాశం తోడ్పాటు అందిస్తుందన్నారు. గత రెండేళ్లుగా కార్పొరేట్ రంగంలో ఉద్యోగ నియామకాల సంక్షోభం నెలకొని ఉన్న మెజారిటీ ఫైనల్ యర్ విద్యార్థులను ఉద్యోగ పత్రాలతో పంపడంలో టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే.విజయ్ శ్రీనివాస్ విజయ పథం తిరుగులేనిదిగా రామయ్య అభివర్ణిం చారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రవికుమార్ అధ్యక్షోపన్యాసం చేస్తూ కాలెజీ యాజమాన్యం సాంకేతికంగా విద్యార్థులను బలోపేతంగా తీర్చి దిద్దేందుకు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. గత రెండు వారాలుగా రెండు-మూడు సంవత్సరాలు విద్యార్థులకు క్యాంపస్ రిక్రూట్మెంట్ శిక్షణ ఇస్తున్న మాక్స్ సంస్థ చైర్మన్ కోటిరెడ్డి మాట్లాడుతూ సంకల్పం ఉంటే దేన్నైనా సాధించవచ్చున్నారు. గత ఐదు సంవత్సరాలుగా ప్రకాశంలో తమ బృందం విజయవంతంగా శిక్షణ ఇవ్వడం సంకల్ప బలమేనన్నారు. మూడవ సంవ త్సరం విద్యార్థులకు శిక్షణ ఇస్తూ నిర్వహించిన పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఆయన నగదు బహుమతులు ఇచ్చి ప్రోత్సాహిం చారు. ప్రకాశం టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే.విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ 10 లక్షల ప్యాకేజీ ఉద్యోగాల సాధన తన లక్ష్యమని విద్యార్థుల హర్ష ధ్వానాల మధ్య ప్రకటిం చారు. దీనికి అనువైన ప్రణాళిక రూపొందించానని, ఇప్పటి మూడవ సంవ త్సర విద్యార్థులు ఫైనల్ ఇయర్లో ఈ లక్ష్యసాధనకు దృష్టి సారించాలన్నారు. మల్టీ నేషనల్ కంపెనీల తో పాటు ఫారిన్ కంపె నీలకు అవసరమైన రీతిలో శిక్షణ ఇచ్చి తీర్చి దిద్దుతానని అభయమిచ్చారు. ప్లేస్మెంట్స్ కోఆర్డినేటర్స్ బాలకృష్ణ, కే.కోటయ్య, ఎన్.మాధవరావు, సురేష్, వి.శ్రీనివాస్ రెడ్డి, షరీఫ్ లు పాల్గొన్నారు.

దశదినకర్మకు హాజరైన ఇంటూరి



విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : కందుకూరు మండలం విక్కిరాలపేట గ్రామంలో తిరుమలశెట్టి వెంకయ్య ఇటీవల మరణించారు విక్కిరాల పేటలో జరిగిన దశదినకర్మకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నార్నె రోశయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు మన్నం శ్రీనివాసులు, గంగవరపు రవికుమార్, నాదెళ్ల వెంకట సుబ్బారావు, మన్నం ప్రభాకర్, మర్రిపూడి హరిబాబు, గంగవరపు నారాయణ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

43 మద్యం బాటిళ్ల పట్టివేత

విశాలాంధ్ర - గూడూరు : నెల్లూరు రైల్వే సీఐ భుజంగరావు సూచనల మేరకు, ఆర్పీఎఫ్ ఎస్ఐ కె. కొండప నాయుడు, గూడూర్ జీఆర్పీ సిబ్బందితో కలిసి గూడూర్ రైల్వేస్టేషన్ చుట్టుప్రక్కల నేరాలు జరగకుండా ఎన్నికల సందర్భంగా ఎలాంటి అక్రమ మద్యం, నగదు రవాణాకు అవకాశం లేకుండా ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో భాగంగా గురువారం ఉదయం గూడూర్ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫామ్ 1 లో దక్షిణం చివరన అనుమానాస్పదంగా ఉన్న పెద్దిరెడ్డి కృష్ణ వద్ద నుండి బెంగుళూరుకి చెందిన సిల్వర్ కప్ బ్రాంది లీటర్ బాటిల్ లు 39, 750 ఎంఎల్ బాటిల్ లు లభించాయి. దీంతో అతనిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి జైలుకు తరలించినట్లు తెలిపారు.

వైసీపీ ఆత్మీయ సమావేశం..ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మండలం చెన్నూరు గ్రామంలో వైసీపీ నాయకులతో ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ ఆత్మీయ సమావేశంలో రానున్న ఎన్నికలలో వైసీపికి భారీ మెజారిటీ చెన్నూరు పంచాయతీ నుంచి రావాలని కోరారు. అనంతరం ఆయన తిప్పవరప్పాడు, కందలి గ్రామాలలో పర్యటించి వైసీపీ నాయకులను కలిశారు. ఈ కార్యక్రమంలో మల్లు విజయ్ కుమార్ రెడ్డి, ఎంపీపీ గురవయ్య, చేవూరు విజయ్ మోహన్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, బాబు రెడ్డి, కొండూరు సునీల్ రెడ్డి,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ ఓ.భాస్కర్ రెడ్డి అంతిమయాత్ర

విశాలాంధ్ర-పీలేరు: బుధ వారం మృతి చెందిన వితలం గ్రామ మాజీ సర్పంచ్ ఓ. భాస్కర్ రెడ్డి అంతిమయాత్ర గురువారం అశ్రునయనాల మధ్య జరిగింది. సుమారు 30సంవత్సరాలు వితలం గ్రామ సర్పంచిగా ప్రజలకు సేవ అందిం చారు. ఆయన భౌతిక కాయానికి నివాళు లర్పించడానికి ఎమ్మెల్యే చిం తల రామచంద్రారెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డితోపాటు రాజకీయ రహి తంగా అనేకమంది ప్రముఖులు హాజరయ్యారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పా రు. బుధవారం కుటుంబ సభ్యులు, సన్నిహితులు, శ్రేయోభిలాషుల మధ్య అంతిమయాత్ర ముగిసింది. భాస్కర్ రెడ్డి లాంటి ఆదర్శ రాజకీయ నాయకుని మృతి చెందడంతో ఒక శకం ముగిసినట్లు అయింది. అంతి మయాత్రలో మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, పీలేరు ఎంపీపీ సతీష్ కుమార్ రెడ్డి, రాజంపేట ఎంపీ వెంకట మిధున్ రెడ్డి తరపున పిఆర్టీ ఉదయ కుమార్, మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు కృష్ణప్ప, ఆయన కుమారులు ఓ.శ్రీధర్ రెడ్డి, ఓ.మహేశ్వర్ రెడ్డి, కోడళ్ళు అహల్యా రెడ్డి, ఇందు రెడ్డి, కూతురు రేగంటి రేఖా రాణి, అల్లుడు, స్వరాజ్ కుమార్ రెడ్డిపాల్గొన్నారు.

కిడ్నీ డయాలసిస్ బాధిత కుటుంబానికి జనసేన నేత రవి చేయూత

విశాలాంధ్ర-పీలేరు:కిడ్నీ డయాలసిస్ బాధిత కుటుంబానికి జనసేన నేత, జిల్లా కార్యదర్శి కలప రవి చేయుత ఇచ్చారు. పీలేరు మండలం లోని చెరువు ముందర పల్లిలో జనసేన పీలేరు మండల నాయ కులు కిడ్నీ డయాలసిస్ జరుగుతున్న హరి కుటుంబానికి ప్రతి నెల నిత్య అవసర సరుకులు అందిస్తామని మాట ఇచ్చిన ప్రకారంగా ఇందు లో భాగంగా 50కేజీల బియ్యం, నెలకి సరిపడా నిత్య అవసర వస్తువులు అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కలప రవి మండల అధ్యక్షులు వల్లెపు మోహన్ కృష్ణ, ఉప అధ్యక్షులు గురు మోహన్, ప్రధాన కార్యదర్శి గజేంద్ర, కార్యదర్శి నవీన్, జనసేన నాయ కులు హరీష్,కాపు యువసేన అధ్యక్షులు అండే సురేష్, జన సైనికులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా ప్రమాదవశ్యాత్తు తన ఎడమ చేతిని కోల్పోయిన కుమార్కు అండగా ఉంటామని ప్రభుత్వం నుండి పింఛన్ వచ్చేలా కృషి చేస్తామని తెలియచేయ్యడం జరిగిందన్నారు.. అలానే గ్రామంలో అన్యాక్రాంతం ఐన ఎస్సి అసైన్డ్ భూములని జనసేన - తెలుగుదేశం ఉమ్మడి ప్రభుత్వం రాగానే హక్కు దారులకు పట్టాలు అందించేలా కృషి చేస్తామని తెలియచేయడం జరిగిందన్నారు.

నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రభుత్వ ఉద్యోగుల నిరసన

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు: ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఐక్య కార్యాచరణసమితి నెల్లూరునగర జెఏసీచైర్మన్, కన్వీనర్చిల కారామకృష్ణా రెడ్డిడేగలమార్కండేయులుఅద్వర్యములో నగరం లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అన్ని పాఠశాలలో ఉద్యోగ ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి వారి విధులలకు హాజరై మధ్యాహ్న బోజన విరామ సమయములో సమస్యలుమీద మాట్లాడారు. నెల్లూరు నగరంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో లంచ్ హవర్ డెమామిస్ట్రేషన్నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లాజేఏసీకన్వీనర్ నాయుడు వెంకటస్వామి,ఏపీఎన్ జిజి ఓస్ అసోసియేట్. అధ్యక్షులు ఆంజనేయ వర్మ,జిల్లా ఉపాధ్యక్షులు,కృష్ణ కుమార్,సంయుక్త కార్యదర్శులు లక్కాకుల పెంచలయ్య,ఈదురు విజయ కుమార్,ఎన్ గిరిదర్,రాజేంద్ర ప్రసాద్ నెల్లూరు నగర కార్యవర్గ సభ్యులు సురేష్,రహమత్,షంషుద్దీన్, చెంచయ్య, మస్తానయ్య, ఇరిగేషన్ నాయకులు సతీష్ రంగాధరబాబు పెద్దసంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

బీసీ కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-ఉదయగిరి : పట్టణంలోని బీసీ కాలనీ ఎస్టీ కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల గోచాలను పంచిపెట్టారు ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన వారితో ముఖాముఖిగా చర్చించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని అన్నారు ప్రజల సమస్యలను సామరస్యంగా విని పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సీఎం ఓబుల్ రెడ్డి జడ్పీ కోచింగ్ నెంబర్ షేక్ గాజుల రాజుద్దీన్ రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి వైసిపి నాయకులు మట్ల లక్ష్మయ్య దస్తికి రహమద్ అశోక్ ప్రసాదు వైసిపి పార్టీ మీడియా ఇంచార్జ్ గోమతి ప్రసాద్ తదితరుతు పాల్గొన్నారు.

మీరు సిద్ధం అయితే..నేను సంసిద్ధమే.. ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర- గుడ్లూరు : రాబోయే ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేయటంలో కందుకూరు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు దూసుకు పోతున్నారు. వరుసగా గ్రామాలలో పర్యటిస్తూ, క్యాడర్ కు దిశా నిర్దేశం చేస్తూ వారిలో ఉత్సాహం నింపు తున్నారు. బుధవారం రాత్రి గుడ్లూరు మండలం చెమిడిదిపాడు, స్వర్ణాజిపురం గ్రామాలలో పర్యటించి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు ఆధ్వర్యంలో కార్యక్రమం జరగగా, ఇంటూరి నాగేశ్వరరావు ముందుగా గ్రామంలోని పార్టీ సీనియర్ నాయకులతో చర్చించారు. వారి సూచనలు, అభిప్రాయాలు తెలుసుకున్నారు. పార్టీ నాయ కులు కార్యకర్తలు అందరూ ఐక్యంగా పనిచేసి రాబోయే ఎన్నికల్లో కందుకూరు నియోజకవర్గంలో పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో వర్ధినేని వెంకట్రావు, చిత్తారి మల్లికార్జున, కారసాల శ్రీనివాసులు, చిత్తారి శ్రీనివాసులు, చీర్ల మాలకొండయ్య, కాకు నాగేశ్వరరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి

అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు :ఎస్సై బాజీ బాబు

విశాలాంధ్ర-లింగసముద్రం : అతి త్వరలో జరగనున్న ఎన్నికల్లో ప్రజలందరూ ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు సహకరించాలని ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరునికి తప్పనిసరి బాధ్యత అని ఎస్ఐ బాజీ బాబు అన్నారు గురువారం రాత్రి మండల పరిధిలోని తాతా హెూటల్ సెంటర్లో ప్రజలతో ఆయన అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ప్రతి ఒక్కరూ తమ ఓటును నిర్భయంగా ఎలాంటి ఒత్తిళ్లకు భయానికి తావు లేకుండా వినియోగించేందుకు ఎన్నికల సంఘం కఠిన నిబంధనలు అమలు చేస్తుందని ప్రతి ఒక్కరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వినియోగించుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు ఎన్నికల్లో అల్లుళ్లకు పాల్పడిన ఓటర్లను బెదిరించిన ఎన్నికల సంఘం నిబంధనలు మేరకు కట్టిన చర్యలు తప్పవని హెచ్చరించారు ప్రజాస్వామ్యంలో ఓటు కే అధిక ప్రాధాన్యత ఉందని అలాంటి ఓటును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకునేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని పిలుపు ఇచ్చారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ఉమేష్ తదితరులు పాల్గొన్నారు

నేడు పెంచలకోనలో రథసప్తమి వేడుకలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మం డలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలన క్షేత్రంలో వెలసి యున్న శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో శుక్రవారం రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్, కార్య నిర్వహణ అధికారి కె.విజయ్ సాగర్ బాబు తెలియజేసారు. ఈ సందర్భంగా సాగర్ బాబు మాట్లాడుతూ శ్రీ పెనుశీల లక్ష్మినరసింహ స్వామి ని ఏడు వాహనాలలో పెంచలకోన పురవీధుల్లో విహరిస్తా రని, స్వామివారికి ప్రీతి పాత్రమైన బంగారు గరుడ సేవ,చక్రసానం, ప్రత్యేక పూజలు,వెదపండితులతో వేదమంత్రాలతో నిర్వహిస్తామన్నారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపా కటాక్షాలు పొందగలరని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్య నిర్వాహక కార్యదర్శి విజయ సాగర్ బాబు తెలియజేసారు.

కొండ బిట్రగుంటలో బ్రహ్మోత్సవాల సన్నాహక సమావేశం

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలంలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు మార్చి 19వ తేదీ నుండి 25వ తేదీ వరకు అంగ రంగ వైభవంగా నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి సీనా నాయక్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సన్నాహక సమావేశంలో అన్ని శాఖల అధికారులు ఆలయ ముఖ్య కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణ పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర -మర్రిపాడు : బీజేపీ చేస్తున్న రైతాంగ,ప్రజావ్యతిరేకచర్యలను నిరసిస్తూ మర్రిపాడు మండల కేంద్రం లో జరగబోయే భారత్ బంద్ "సు పారిశ్రామిక సమ్మెను అధిక సంఖ్యలో రైతులు, కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి బత్తల రత్నయ్య విజ్ఞప్తి చేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి సయ్యద్ రహమతుల్లా సిఐటియు కార్యదర్శి బత్తల రత్నయ్య సిపిఎం సీనియర్ నాయకులు సూర్యనారాయణ సిపిఎంఅభిమానులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు గుడ్లూరు విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-గుడ్లూరు : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గుడ్లూరు నుండి ధనుష్ గుప్తా రాష్ట్ర స్థాయి ఇన్స్పైర్ మనక్ పోటీలకు ఎంపిక అయ్యారు. దర్గా మిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయిలో పోటీలు జరుగగా, అందులో 130 మంది పాల్గొ న్నారు. అందులో 13 ప్రాజెక్టులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. అందులో గుడ్లూరుకు చెందిన ధనుష్ గుప్తా చేసిన లిజనింగ్ త్రో టీత్ ప్రదర్శన 6వ స్థానంలో నిలిచింది. గుడ్లూరు మండలం నుండి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం ఇదే తొలిసారి. గుడ్లూరు నుండి రాష్ట్రస్థాయికి తొలిసారి ఎంపికవడంపై గైడ్ టీచర్ కాపులూరి వెంకటేశ్వర్లుకు, విద్యార్థి ధనుష్ గుప్తాకు సైన్స్ ఉపాధ్యాయులు సులోచన, మురళి, కేశవులు మరియు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు. కందుకూరు డెప్యూటీ విద్యా అధికారి శ్రీనివాసరావు కూడా ఉపాధ్యాయులు కాపులూరి వెంకటేశ్వర్లు కు, విద్యార్థి గుప్తా కు అభినందనలు తెలిపారు.

ఆర్థిక అభివృద్ధికి అక్షరాస్యత ముఖ్యం

విశాలాంధ్ర-ముత్తుకూరు : ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరికి ఆర్థిక అక్షరాస్యత అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉం దని నాబార్డ్ డీడీఎం రవి సింగ్ తెలిపారు. గురువారం స్థానిక మత్స్య కళాశాలకు ఎదురుగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిఎఫ్ ప్రాజెక్టు నూతన కార్యాలయాన్ని నెల్లూరు జిల్లా ఎల్డి ఎం.ప్రదీప్ కుమార్‌తో కలిసి ప్రారంభించారు. సందర్భంగా రవి సింగ్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లా ముత్తుకూరులో ఫిషరీస్ఈ సందర్భంగా నాబార్డ్ డిడియమ్ రవి సింగ్ మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిటర్స్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ఫండ్ కెనరా బ్యాంక్ వారి సౌజన్యంతో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ ఫర్మ్మ మెషన్ సంస్థ అధ్వర్యంలో జిల్లా మొత్తం వివిధ మండలాల్లో ఆర్థిక అక్షరాస్యత కేంద్రంను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు అందరూ ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలన్నారు. సామాజిక భద్రత పధకాలు అయిన ప్రధాని మంత్రి జీవన జ్యోతి పధకం, ప్రధాని మంత్రి సురక్ష భీమా యోజన,అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన వంటి వివిధ పథకాలు పొందాలని తెలిపారు. నెల్లూరు జిల్లా లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బ్యాంకు సేవలు మరియు యాప్స్, క్యూఆర్ కోడ్ వాటిపై ప్రత్యేకమైన అవగాహన కలిగి నగదు రహిత లావాదేవీలు నిర్వహణకు బ్యాంకింగ్ రుణాలు,బీమా పథకాలు, డిపాజిట్లు బ్యాంకింగ్ పథకాలు ద్వారా ఏవిధంగా లబ్ది పొందాలో ఈ ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలు ద్వారా ప్రజలు అందరికి అవగాహన కల్పిస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ టి.స్టేట్ కోఆర్డినేటర్ బాబు రావు,నోడల్ ఆఫీసర్ సాయి కుమార్, ఏపియమ్.పెంచల బాబు ఎస్ఎస్టి.జిల్లా కోఆర్డినేటర్ సతీష్, సిసిలు ఎస్ఎస్టి కౌన్సిలర్స్ పాల్గొన్నారు.